


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** ఫిబ్రవరి 28,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం – శిశిర ఋతువుమాఘ మాసం – బహళ పక్షంతిథి:చవితి రా1.05 వరకువారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:చిత్ర పూర్తి యోగం:గండం మ3.13 వరకు కరణం:బవ మ12.14 వరకు తదుపరి బాలువ రా1.05 వరకువర్జ్యం:మ2.04 –3.49దుర్ముహూర్తము:ఉ11.49 – 12.35అమృతకాలం:రా12.34 – 2.19రాహుకాలం:మ12.00 – 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 – 9.00 సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 153 వైఎస్ఆర్/కడప బుధవారం 28 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 153 YSR/KADAPA Wednesday, 28 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# అంతరిక్షానికి వెళ్లే భారతీయులు వీరే..

## వ్యోమగాములు పేర్లు ప్రకటించిన మోదీ







తిరువనంతపురం: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం ఎంపికైన వ్యోమగాముల పేర్లను ప్రధాని మోదీ ప్రకటించారు.భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లనున్నారు. భారత నేల నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందంగా వీరు ఘనత దక్కించుకోనున్నారు.కౌంట్‌డౌన్ మనదే.. రాకెట్ మనదే: మోదీకేరళలోని తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని వారిని పరిచయం చేస్తూ.. స్టాండింగ్ ఒవేషన్‌తో సత్కరించారు. 'విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ నుంచి మరొక చరిత్రాత్మక ప్రయాణాన్ని వీక్షించనున్నాం. ఈ రోజు నలుగురు వ్యోమగాములు భారత్‌కు పరిచయమయ్యారు. ఇవి నాలుగు పేర్లు కాదు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను అంతరిక్షంలోకి తీసుకెళ్లే శక్తులు. 40 ఏళ్ల తర్వాత మరోసారి భారతీయుడు అంతరిక్షంలోకి వెళ్తున్నాడు. అయితే ఈసారి కౌంట్‌డౌన్ మనదే. రాకెట్ మనదే' అంటూ ప్రధాని వారిని కొనియాడారు. గతంలో రాకేశ్‌శర్మ భారత్ తరఫున అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యోమగామిగా రికార్డు సృష్టించారు. అయితే ఆయన రష్యా ప్రయోగకేంద్రం నుంచి వెళ్లిన నౌకలో ఈ ఘనత అందుకున్నారు.ఇక, మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతున్న తరుణంలో.. గగన్‌యాన్ మన అంతరిక్ష రంగాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చనుందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రంగంలో భారత నారీ శక్తి కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. మహిళా శాస్త్రవేత్తలు లేకుండా చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్‌లను ఊహించుకోలేమని తెలిపారు.ఈ వ్యోమగాముల బృందం కొద్దికాలం రష్యాలో శిక్షణ పొందారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ)తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ వారిని సుశిక్షితులను చేసింది. ప్రస్తుతం స్వదేశంలో ఇస్రో వారిని తీర్చిదిద్దుతోంది. 2025లో జరిగే ఈ యాత్ర కోసం వారు నిరీక్షిస్తున్నారని గతంలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. వారిని రోదసిలోకి పంపి, మూడు రోజుల తర్వాత భూమికి తీసుకురావడం ఈ యాత్రలో కీలకాంశమని తెలిపారు. ఈ మిషన్ సాంతం వారు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా చూసేందుకు శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇచ్చారు. అలాగే సాంకేతిక విభాగాల్లోనూ పట్టు సాధించారు.

# రూ.500కే గ్యాస్ సిలిండర్..

## జీవో జారీ



హైదరాబాద్: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)అర్హులైనవారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'మహాలక్ష్మి'లో మరో హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసింది.రేషన్‌కార్డు ఉన్న వారికే ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో రేషన్‌కార్డు ఉన్న కుటుంబాల సంఖ్య 89.99 లక్షలుగా ఉంది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తెల్లరేషన్‌కార్డు దారులకు రూ.500కే సిలిండర్ ఇవ్వనున్నారు. గ్యాస్ కంపెనీలకు నెలవారీగా సబ్సిడీ చెల్లిస్తామని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బును గ్యాస్ కంపెనీలు బదిలీ చేయనున్నాయి. మూడేళ్ల సరాసరి వినియోగం ఆధారంగా సిలిండర్లు ఇవ్వనున్నారు.

# కెనడాలో భారత అధికారులకు బెదిరింపులొచ్చాయ్:

## జైశంకర్



దిల్లీ: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)కెనడాలో గత ఏడాది భారత దౌత్యాధికారులకు వరుస బెదిరింపులు వచ్చాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అదే సమయంలో ఆ దేశ వ్యవస్థల నుంచి ఎలాంటి సహకారం లభించలేదన్నారు.అందువల్లే అక్కడ వీసా జారీ సేవలను నిలిపివేయాల్సి వచ్చిందని వివరించారు. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత ఏజెంట్లే కారణమని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిరాధార ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య అప్పట్లో దౌత్యపరమైన విభేదాలు తలెత్తాయి. ఫలితంగా గత ఏడాది సెప్టెంబర్‌లో భారత్ అక్కడ వీసా సేవలను నిలిపివేసింది. ఆ సమయంలో తలెత్తిన పరిస్థితులను వివరిస్తూ జైశంకర్ సోమవారం ఓ సమావేశంలో పై వ్యాఖ్యలు చేశారు.శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్, లండన్‌లోని హైకమిషన్‌పై దాడులు చేసిన వారితో పాటు కెనడాలో భారత దౌత్యాధికారులను బెదిరించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని జైశంకర్ డిమాండ్ చేశారు. కెనడాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు ఓ దశలో భారత దౌత్య కార్యాలయాలపై 'స్మోక్ బాంబు'లు విసిరారని తెలిపారు. వారికి అక్కడ అంత స్వేచ్ఛ లభించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర దేశాల ప్రతినిధులను బెదిరించే స్థాయికి వాక్‌స్వేచ్ఛ విస్తరించడం మంచిది కాదని హితవు పలికారు.యూకే, యూఎస్, ఆస్ట్రేలియాలోనూ ఈ తరహా దాడులు జరిగాయని జైశంకర్ గుర్తుచేశారు. తగినంత భద్రత లభించలేదని తెలిపారు. కానీ, తర్వాత పరిస్థితులు చక్కబడ్డాయని పేర్కొన్నారు. ఇప్పుడు అక్కడ ఎలాంటి దాడులు జరిగినా చాలా బలమైన ప్రతిస్పందన వస్తుందని వెల్లడించారు. ఒక దేశ రాయబార కార్యాలయాలపై దాడులు జరిగినప్పుడు స్థానిక ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తప్పుడు సంకేతాలను పంపిస్తుందని స్పష్టం చేశారు.

# ఫార్మా రంగం సవాళ్లను అర్థం చేసుకోగలను:

## సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా – 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు.జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అగ్రగామిగా ఉంది. కొవిడ్ అనంతరం ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించారు. లైఫ్‌సైన్సెస్ రాజధాని మన నగరం అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచంలో మూడు కొవిడ్ వ్యాక్సిన్‌లు వచ్చాయి. వాటిలో ఒక వ్యాక్సిన్‌ను అందించిన ఘనత హైదరాబాద్‌కు దక్కింది. ఎన్నో పరిశోధనలకు నిలయంగా ఉంది మన భాగ్యనగరం. జాతీయ, అంతర్జాతీయ, స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఎంఎస్ఎంఈలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఫార్మా రంగంలో సవాళ్లను నేను అర్థం చేసుకోగలను. ఇటీవల కొంత మంది ఫార్మా రంగ ప్రతినిధులతో సమావేశమయ్యా. ఈ రంగానికి బాసటగా నిలుస్తాం" అని భరోసా ఇచ్చారు.

# అమెరికాలో మళ్లీ తెల్లపొడి కలకలం...

## ట్రంప్ కుమారుడికి పంపిన దుండగులు





మయామి: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)అగ్రరాజ్యం అమెరికా లో మరోసారి తెల్లపొడి కలకలం సృష్టించింది. అధ్యక్ష అభ్యర్థిత్వానికి డొనాల్డ్ ట్రంప్ మరోసారి పోటీ పడుతున్న వేళ..పెద్ద కుమారుడు ట్రంప్ జూనియర్ ు వైట్ పౌడర్‌తో ఉన్న ఓ లేఖ వచ్చింది. దీంతో ఎమర్జెన్సీ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు.ఫ్లోరిడాలోని ట్రంప్ జూనియర్ హోం ఆఫీసుకు సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు లేఖ పంపారు. దాన్ని తెరవగా తెల్లపొడి అంటుకుంది. దీంతో అత్యవసర సిబ్బందికి సమాచారమివ్వగా వారు ఆ పొడిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆ పొడి ఏంటన్నది తెలియరానప్పటికీ.. అంత ప్రమాదకరం కాకపోవచ్చని అధికారులు భావిస్తున్నారు. సీక్రెట్ సర్వీస్ విభాగంతో కలిసి పామ్ బీచ్ షెరీఫ్ పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు.కాగా.. ట్రంప్ జూనియర్‌కు ఇలా దుండగులు తెల్లపొడి పంపించడం ఇదే తొలిసారి కాదు. 2018లో ఓ సారి వైట్‌పౌడర్‌తో ఉన్న లేఖ రాగా.. దాన్ని ఆయన భార్య తెరవడంతో అనారోగ్యానికి గురయ్యారు. కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అంతకుముందు 2016లో ట్రంప్ మరో కుమారుడు ఎరిక్‌కు కూడా ఇలాంటి లేఖనే పంపారు. ట్రంప్ టవర్‌కు రెండుసార్లు తెల్లపొడి కవర్స్ వచ్చాయి.అమెరికాలో 2001లో తొలిసారి ఈ వైట్‌పౌడర్ తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పలు మీడియా సంస్థలు, ఇద్దరు సెనెటర్ల కార్యాలయాలకు ప్రమాదకర ఆంత్రాక్స్‌తో కూడిన లెటర్లను దుండగులు పంపించారు. వాటి కారణంగా అప్పట్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

## నలుగురు మావోయిస్టుల మృతి



రాయ్‌పూర్: ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో)ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలో జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు.డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దళాలకు, మావోయిస్టులకు మధ్య మంగళవారం ఉదయం ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి.డీఆర్‌జీ పెట్రోలింగ్ బృందం చిన్న తుంగలీ అడవీ ప్రాంతంలో గాలిస్తుండగా.. మావోయిస్టులు తారసపడినట్లు పోలీసులు తెలిపారు. దీంతో కాల్పులు చోటుచేసుకున్నాయని, ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు హతమైనట్లు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రదేశం నుంచి మృతదేహాలతో పాటు కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

# సంగంకు భారీగా బయల్దేరిన తెలుగుయువత...

## విద్యా సంస్థల ఏజీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



నెల్లూరు ఫిబ్రవరి 27(తరణం బ్యూరో )మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు... నారాయణ విద్యా సంస్థల ఏజీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో... తెలుగుయువత సంగం బ్యారేజ్ వద్దకు బయల్దేరింది. టీడీపీ హయాంలో మాజీ మంత్రి నారాయణ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టును దాదాపు 90 శాతం పూర్తి చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రాజెక్టును గడిచిన ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇందుకు తెలుగుయువత నిరసనకు దిగింది. ఈ నేపథ్యంలో... నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ ఎస్‌వీజీఎస్ కళాశాల మైదానం నుంచి 50 టెంపోలలో... సుమారు వెయ్యి మంది యువత సంగంకు పయనమయ్యారు. ఈ సందర్భంగా అడుగడుగునా... జై తెలుగుదేశం...జై నారాయణ అంటూ నినాదాలు హోరెత్తించారు.

# జనసేన, తెలుగు దేశం పార్టీ ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేయండి

## రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు

రాజంపేట.ఫిబ్రవరి.27 (తరణం ప్రతినిధి)నేడు తాడేపల్లి గూడెంలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ కలిసి ఉమ్మడిగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు య శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారంఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో నేడు బుధవారం జరగబోయే తెలుగు జనవిజయ కేతనం "జెండా" మీకోసం మీవెంటే బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ను ఆవిష్కరించిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులకు , జనసైనికులకు, వీరమహిళలకు పిలుపునిచ్చారు.యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో రాజంపేట నుండి తాడేపల్లి గూడెం బహిరంగ సభ కు వెళ్తున్న జనసేన శ్రేణులు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర ,మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,ఆకుల చలపతి, గురివిగారి వాసు,శివ శంకర్ రాజు, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, చిట్టే బాస్కర్, మన్నెం సుబ్బయ్య,శంకర్ రాజు, మల్లి, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.



# స్వామినాథన్ కమిటీ రిపోర్టును వెంటనే అమలుచేయాలి




కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-27-(తరణం విలేఖరి)-ఫిబ్రవరి 24వ తేదీన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు-బండి జకరయ్య, ప్రధానకార్యదర్శి ఎస్ ఎ సత్తార్, నగరఅధ్యక్షుడు వై విష్ణుప్రీతంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి-కదిరి ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త స్వామినాథన్ రైతుల పెట్టుబడి,దిగుబడి ఖర్చులు,ప్రకృతి వైపరీత్యాలు,మద్దతుధర, గిట్టుబాటుధర,రైతుశ్రమ తదితర రైతాంగ సమస్యలపై అధ్యయనంచేసి రిపోర్ట్ ఇచ్చారు. స్వామినాథన్ కమిటీ రిపోర్టును అమలుచేయాలని డిమాండ్ చేస్తూ వివిధ రాజకీయపార్టీలు, రైతుసంఘాలు 2018 నుండి పలురకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా 365 రోజులు ఢిల్లీలో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలలో 700 మందికిపైగాపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. స్వామినాథన్ కమిటీ రిపోర్టులను అమలు చేస్తామని గతసంవత్సరం రైతుల ఆందోళన కార్యక్రమం సందర్భంగా బిజెపి ప్రభుత్వం హామీఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చినమాట ఏమాత్రం నిలబెట్టుకోలేదు. మళ్లీ స్వామినాథన్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని ఈనెల 21వ తారీఖునుండి రైతులు తిరిగి ఢిల్లీవద్ద ఆందోళనలు ప్రారంభించారు. రిపోర్టులను అమలు చేయకపోగా పైగా తగుదునమ్మా అంటూస్వామినాథన్ కు ప్రభుత్వం భారతరత్న బిరుదునిచ్చింది. ఇది ఎలా ఉందంటే "గిల్లి జోల పాడినట్లుగా "ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిరాగానే స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ విషయమై జరిగే దేశవ్యాప్త పోరాటాలకు, రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని వారు తెలిపారు.

# పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం.

## డాక్టర్ మహమ్మద్ వాసీమ్






రాయచోటి ఫిబ్రవరి27 తరణం ప్రతినిధి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ వాసీమ్ అన్నారు. మార్చి నెల 3వ తేది ఆదివారం రోజు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమము పై చింతపర్తి పి.హెచ్.సి లో సమావేశం మంగళవారం రోజు వైద్య ఆరోగ్య శాఖ మరియు అనుబంధ శాఖల సిబ్బంది కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మహమ్మద్ వాసీమ్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సం లోపు పిల్లలందరికీ ఆదివారం 3.3.24 వ తేదీన నిర్దేశించి ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ లలో ఉదయం 7.00గం నుండి సాయంత్రం 5.00 గం వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అన్నారు.. మన చింతపర్తి పి.హెచ్.సి.పరిధిలో మొత్తం 5సం లోపు పిల్లలు 1984మందిని నమోదు చేసి వారందరికీ పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.పి.హెచ్.సి వ్యాప్తంగా 20 పోలియో చుక్కల కేంద్రాలు ,2రూట్ లను ఏర్పాటు చేశామని మరియు బస్టాండ్లో 1 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అనగా ఇటుక బట్టీల దగ్గర,భవనాల నిర్మాణం జరిగే చోట,మురికివాడల్లో నివసించే చోట, ఫ్లై ఓవర్ ల కింద నివసించే చోట,రహదారి పనులు జరిగే చోట,సంచార జాతుల వారు,చేపలు పట్టు వారు,సంతలలో,వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకునే చోట,రాళ్లు,బండలు కొట్టే చోట నివాసం ఉండే ప్రాంతాలను 5 గుర్తించామని ఇక్కడ నివాసం ఉండే వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలను గుర్తించామని తెలిపారు. ఒకవేళ 3.3.24 వ తేదీన పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిపోయిన పిల్లలకు గాను 4.3.24 మరియు 5.3.24 తేదీలలో వారి యొక్క పోలియో చుక్కలు వేయు బూత్ పరిధిలోని నలుగురు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ప్రతీ ఇంటికి వెళ్లి విచారించి పోలియో చుక్కలు వేసుకొని బిడ్డలకు పోలియో చుక్కలు వేసి వారి ఇంటి పైన మార్కింగ్ చేస్తారని తెలిపారు. పోలియో చుక్కలు వేయించుకున్న ప్రతీ బిడ్డ యొక్క ఎడమ చేతి చిటికెన వేలు కు జెన్షన్ వైలెట్ తో మార్కింగ్ చేస్తారని తెలిపారు. కావున అన్ని అనుబంధ శాఖల వారు విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ,విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ జాతీయ సామూహిక పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని పోలియో రహిత సమాజ స్థాపన లక్ష్యాన్ని సాధించుటలో భాగస్వామ్యమై విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ ఎలా పోలియో బూత్ నిర్వహించాలి,రెండు,మూడవ రోజు గృహ సందర్శనాలు ఎలా చేయాలి.పర్యవేక్షకులు సుధాకర్ మాట్లాడుతూ ఏ ఒక్క బిడ్డ తప్పిపోకుండా పోలియో చుక్కలు వేయడం మన లక్ష్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కొండయ్య, మహమ్మద్ వాసీమ్.సి.హెచ్.ఓ.ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,ఆరోగ్య పర్యవేక్షకులు సుదాకర్, భానుభి,ఎమ్.ఎల్.హెచ్.పి లు,ఏ. ఎన్. ఎమ్ లు,అంగన్వాడీ టీచర్స్,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం యొక్క గోడ పత్రికలు ఆవిష్కరించారు.

జై ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

# ఘనంగా తెదేపా నాయకులు షంషీర్ జన్మదిన వేడుకలు.

## హాజరైన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) తెలుగుదేశం పార్టీ నాయకులు షంషీర్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నాయకులు షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి పలువురు నాయకులు, కార్యకర్తలు షంషీర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నమ్మదగిన నాయకుడు షంషీర్ అని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారన్నారు. కల్మషం లేని వ్యక్తి, అందరినీ ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం షంషీర్ సొంతమన్నారు. వ్యక్తి గతంగా తనకు అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉంటున్న షంషీర్ ఆ భగవంతుడి చల్లని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నాదెళ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి,బాలు స్వామి,నాగూర్ వలి,పఠాన్ ఖాదర్ ఖాన్, నాదెళ్ల శివ, సహదేవ నాయుడు, రాగినేని రఘుపతి నాయుడు, బాలమాలి శేఖర్, ఇంతియాజ్, పూలకుంట్ల హరి మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో సేవా సంస్థలు

## - జే.బి.వి.యస్ థి ప్రెసెర్వెర్ సేవ సమితి.






కడప ఫిబ్రవరి 27( తరణం బ్యూరో)సమాజంలో నిరక్షరాస్యత, పేదరికం,ఆకలి కొరతను నిర్మూలించడంలో సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వి సుదర్శన రెడ్డి తెలిపారు. జే.బి.వి.యస్ థి ప్రెసెర్వెర్ సేవ సంస్థ , సమారిటన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎన్జీవో డే సందర్భంగా వ్యాస రచన పోటీలు , ఉపన్యాస పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా జే.బి.వి.యస్ థి ప్రెసెర్వెర్ సేవ సంస్థ వ్యవస్థాపకుడు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అశోక్ మాట్లాడుతూ ఎన్జీవో సేవా సంస్థ స్థాపించాలని ఆలోచన ఒకరిదైనా ఎన్జీవో సేవా సంస్థ ముందుకెళ్లాలంటే ప్రతి ఒక్కరి సహాయ తోడ్పాటు అవసరమవుతాయని అన్నారు, యువత తమకు ఎందుకని చేతులు కట్టుకొని కూర్చోకుండా సమాజ సేవలో ప్రజా శ్రేయస్సు కై అడుగు ముందుకు వేయాలని, అలా యువత ముందుకు వచ్చిన రోజే ప్రపంచంలోని పేదరికాన్ని ఆకలి కొరతను నిరక్షరాస్యతని తుడిచిపెట్టొచ్చు అని అన్నారు. సమారిటన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భరత్ మాట్లాడుతూ చాలామంది డబ్బు ఉంటేనే సేవా కార్యక్రమాలు చేయవచ్చు అని బ్రహ్మ పడుతుంటారు డబ్బు లేకుండా చేసే సేవా కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని తెలుపుతూ మనం ఎప్పుడైనా ఉద్యోగాలకు కానీ లేకపోతే సెటిల్ అవ్వడానికి కానీ వేరే ఊర్లకు వెళ్ళినప్పుడు అక్కడ సోషల్ మీడియాను ఉపయోగించి అక్కడున్న ఎన్జీవోస్ ని సంప్రదించి వారికి సహాయం తోడ్పాటు అందించాలని కోరుతున్నాం అన్నారు, ప్రాజెక్ట్ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి జిల్లాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.జే.బి.వి.యస్ థి ప్రెసెర్వెర్ సేవ సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయిషా మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి వయసు వృత్తి తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు సమాజ సేవకై నడుం బిగించాలన్నారు, విద్యార్థి దశలోనే మనం సేవ చేయడం అలవర్చుకోవాలని సేవా గుణం ఉన్నవారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. వరల్డ్ ఎన్జీవో డే సందర్భంగా వ్యాస రచన పోటీలు , ఉపన్యాస పోటీలు లలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. ఉపన్యాస పోటీలో విజేతలు మొదటి బహుమతి సాయి పుష్పిత, రెండవ బహుమతి ధనుంజయ రెడ్డి, మూడవ బహుమతి తాఫిక్, వ్యాసరచన మొదటి బహుమతి సుజిత, రెండవ బహుమతి దుర్గ, మూడవ బహుమతి జ్యోతిర్మయి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పివోలు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ , సంస్థ సభ్యులైన సిరి,కార్తీక్,సాహెబ్, శ్రీకాంత్, ఉస్మాన్,మహిమ,సోలోమాన్,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నలవీర గంగాభవానీ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.

**మొక్కులు చెల్లించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులతో కిక్కిరిసిన ఆలయం.**

**శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు.**

**ఎద్దుల పరుష కు సిటియం ప్రత్యేక గుర్తింపు.**



మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం సి.టి.యం. గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ నలవీర గంగాభవానీ అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి తిరుణాల జరగగా మంగళవారం పగలు తిరణాల కొనసాగింది. జాతర ను పురస్కరించుకొని సిటిఎం గ్రామంలోని ప్రజలుడీలు, బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించి కృపాకటాక్షానికి పాత్రులు అయ్యారు. జాతరను పురస్కరించుకొని ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు మరియు సర్పంచ్ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఆనంద పార్థసారథి మరియు ఎంపిపి ఈ. రెడ్డెమ్మ వెలుగు చంద్ర ల పర్యవేక్షణలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. పగలు తిరుణాలలో భాగంగా కళ్ళిపాటు, అమ్మవారి ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగాయి. బుధవారం దోపు తిరుణాలతో వేడుకలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మండలం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకుని కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు. సోమవారం రాత్రి తిరునాల లో భాగంగా పెద్ద ఎత్తున భక్తులు కట్టిన చాందిని బండ్లు తిరునాల కు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. అదే విధంగా వైయస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మల పాటి రమేష్ తో పాటు రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖులు, అమ్మవారి ని దర్శించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరు వారి కోరికలను కొంగుబంగారం చేసే చల్లని తల్లి గా నల వీర గంగ భవాని అమ్మవారు గత 300 సంవత్సరాలుగా భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నారని తెలిపారు. ఏడాదికి ఒకసారి జరిగే జాతర అంగరంగ వైభవంగా కొనసాగు తాయని, అమ్మవారిని దర్శించుకోవటానికి నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు రావడం జరుగుతుందని గుర్తుచేశారు.నేటి నుండి మార్చి 3 వ తేది వరకు ఎద్దుల పరుష కొనసాగనుండి. వివిధ ప్రాంతాల రైతుల రాక ప్రారంభమైంది.

# విశాఖ లో ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ సమావేశం.

**అన్ని జిల్లాల్లో సబ్ కమిటీల ను ఏర్పాటు చేయాలి.**

**రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి.**







మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం విశాఖ పట్నంలో నిర్వహించ బడినదని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. మునిగోపాల కృష్ణ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర పెన్షనర్స్ భవన్ లో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రామ చంద్ర రావు తో పాటు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.ముని గోపాల కృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి మాట్లాడుతూ అన్ని జిల్లా లలో సబ్ కమిటీలను ఏర్పాటు చేయలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ముని గోపాల మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో సీనియర్ సిటిజన్స్ కు అర్టీసీ బస్సు ల్లో 25 శాతం రాయితీ ఉందంటే అది సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ పోరాటం ద్వారా అమల్లో కి వచ్చిందేనని గుర్తు చేశారు. అదే సమయం లో రైల్వే రాయతీ రద్దు ను ఆక్షేపించారు. కరోనా మహమ్మారి వెళ్లిపోయిన కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ కు రైల్వే ప్రయాణంలో రాయితీని పునరుద్ధరించక పోవడం బాధాకరం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయిలో కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావడం కోసం త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని రైల్వే రాయితీ ఇచ్చిన వారికే ఓటు వేస్తామనే డిమాండ్ వినిపిస్తామని చెప్పారు. అలాగే ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆవిర్భావం పై స్పందిస్తూ అన్నమయ్య జిల్లా నుండి అ పార్టీ అధ్యక్షులు సుబ్బరాయన్ , ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడ్ సమక్షంలో పెద్ద ఎత్తున పెన్షనర్లు చేరనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో విశాఖ పట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ పతి, అసోసియేట్ అధ్యక్షులు, వెంకట రమణ, ఉమాపతి, రావు, ప్రసాద్, ధనలక్ష్మి లు పాల్గొన్నారు.

# కమలాపురంలో వాలంటీరీకి వందనం.





కమలాపురం ఫిబ్రవరి 27(తరణం విలేకరి)వాలంటీర్ వ్యవస్థ తోనే ప్రజలకు న్యాయం జరుగుతోందని, సచివాలయాల ద్వారా అర్హత గల వారందరికీ కూడా నవరత్నాల పథకం యొక్క లబ్ధి పొందడం జరుగుతున్నదని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వాలంటరీకి వందనం కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సేవ మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం యొక్క వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు పురస్కారాలు అందించి, దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యానికి ప్రతీకగా రాష్ట్రంలో ప్రతి రెండు వేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి,ప్రజల ముంగిటికే వాలంటీర్లతో సేవలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. కరోనా వంటి కష్ట కాలములో వాలంటీర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. అర్హత గల పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అవినీతికి తా వు లేకుండా, పారదర్శకంగా, సేవాభావంతో, వార్డు వాలంటీర్లు అందిస్తున్నారు.అంటే ఆఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్ననవరత్నాలతో పాటు వివిధ పథకాలు నేరుగా ప్రజలకుఅందించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమంసచివాలయ వ్యవస్థ తోనే సాధ్యమైంది అని తెలిపారు. ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వలేకనే బురద చల్లడం సరైన పద్ధతి కాదని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాములో కండువా కప్పుకుంటేనే పథకం పేదలకు అందిస్తామని వేధించే వారని తెలిపారు.జగనన్న బటన్ నొక్కి పేదలకు సాయం అందించడం ప్రజలు మరిచిపోలేరని తెలిపారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా లతో వాలంటీర్లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన పంటల సలహాదారు ఎస్. ప్రసాద్ రెడ్డి కమలాపురం మండల కన్వీనర్ ఉత్తమా రెడ్డి, డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ . సీ.పుల్లారెడ్డి, జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ గండి భారతి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు శ్రీనివాసులు రెడ్డి, సాదిక్, హీ ధైయి తుల్లా, ఆర్ వి ఎన్ ఆర్,, కౌన్సిలర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు, స్పెషల్ ఆఫీసర్ , ఎంపీడీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, అధికారులు వాలంటీర్లు,పాల్గొన్నారు

# తెనాలిలో రామాచార్యులు విగ్రహావిష్కరణ





తెనాలి, ఫిబ్రవరి 27(తరణం ప్రతినిధి)బిజెపి అగ్రనేత, అర్చక ఉద్యమ పితామహుడు దివంగత తమిరిశ రామాచార్యులు కాంస్య విగ్రహావిష్కరణ తెనాలి ట్యాంక్ బండ్ పై ఆయన తనయుడు డాక్టర్ అనంతాచార్యులు నేతృత్వంలో మంగళవారం వైభవంగా జరిగింది. త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రామాచార్యులు విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. టుబాకో బోర్డు మాజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, మేడూరి శ్రీనివాసమూర్తి, డాక్టర్ దక్షిణామూర్తి, పార్టీ నేతలు స్వరూపరాణి, పాటిబండ్ల రామకృష్ణ, వనమా పూర్ణ చంద్రరావు, నరేంద్ర కుమార్, అర్చక సంఘం నేత ఆత్రేయ బాబు తదితరులు ప్రసంగించారు. రామాచార్యులు నీతి నిజాయితీ, వ్యక్తిత్వం కల నిరాడంబరుడు అని వక్తలు కొనియాడారు.

# నాడి సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించాలి

**గ్రామీణ,గిరిజన ప్రాంతాలకు న్యూరో వైద్యం చేరువ కావాలి**

**ఏపి ఎన్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు పి.విజయ**

**కడపలో ట్విన్ డిస్ట్రిక్ట్ న్యూరో క్లబ్ ప్రారంభం**

**టిడిఎన్సీ ద్వారా ఉమ్మడి జిల్లాలో కార్యక్రమాలు**




కడప, ఫిబ్రవరి 27(తరణంవిలేకరి)నాడీ సంబంధిత వ్యాధులపై గ్రామీణ, మారుమూల గిరిజన ప్రాంతాలలో మరింత అవగాహన కల్పించేలా ట్విన్ డిస్ట్రిక్ట్ న్యూరో క్లబ్ సంస్థ కార్యక్రమాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యూరో వైద్యుల సంఘం (ఏపి ఎన్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి విజయ సూచించారు.సోమవారం నగరంలోని ద్వారకా నగర్ లో వైయస్సార్, అన్నమయ్య జిల్లాలకు చెందిన న్యూరో సర్జన్లు, న్యూరో ఫిజీషియన్లు సమావేశయ్యారు.ఈ కార్యక్రమంలో ట్విన్ డిస్ట్రిక్ న్యూరో క్లబ్ క్లబ్ ను ప్రారంభించి, లోగోను ఆవిష్కరించారు.అనంతరంముఖ్య అతిథిగా హాజరైన డా.విజయ మాట్లాడుతూ సమాజంలోని ప్రజానీకానికి నరాల వ్యాధుల గురించి మరింత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మారుతున్న కాలానుగుణంగా, మానవుని జీవనశైలిలో అనేక మార్పులు వస్తున్నాయని తెలిపారు. కార్లలో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీట్ బెల్ట్, అలాగే ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలను కొంతవరకైనా అరికట్టవచ్చని చెప్పారు. అనంతరం ఏపీ న్యూరో వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐ.బాబ్జి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన న్యూరో వైద్యులంతా ఈ సంస్థ ద్వారా సంఘటితంగా ఉండాలని ఉద్బోధించారు. సంఘం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు అవ్వారు అర్జున్ కుమార్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు నాడీ సంబంధిత వ్యాధుల పట్ల మరింత చైతన్య పెంపొందించేలా సంఘం ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ట్విన్ డిస్ట్రిక్ న్యూరో క్లబ్ కు ఐఎంఏ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య రంగానికి సంబంధించిన పలు అంశాలపై వైద్యులు చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్విన్ డిస్టిక్ న్యూరో క్లబ్ అధ్యక్షులు డాక్టర్. కమ్మినేని ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ డాక్టర్ డి. జగదీశ్వర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఆర్.జయచంద్రా రెడ్డి, న్యూరో వైద్యులు డా. క్రాంతి కుమార్, డా. జి.గణేష్, డా. కె.జగదీష్ బాబు, డా.నవీన్ ప్రసాద్, డా.జె. మోహన్ సిద్ధార్థ్,డా. సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ షాప్ డీలర్లు , ఎం డి యు ఆపరేటర్లు కు సమావేశము



లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 27 తరణం విలేఖరి మండలం తాసిల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డన్న సివిల్ సప్లై తాసిల్దార్ ఎస్ ఉస్మాన్ సాహెబ్ ఎం డి యు మరియు రేషన్ షాప్ డీలరు సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో ఎండియూలు మార్చి నెల ఒకటవ తేదీన ఉదయం 7 గంటల నుంచి ఈపాస్ మిషన్ ఓపెన్ చేసి సరుకులు ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించిన ధరకే అమ్మాలన డీలర్ల ఆథరైజేషన్ రెన్యువల్ చేయించుకోవాలని కోరారు

# ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

**ఆర్డీవో టీ. మోహన్ రావు**




రాజంపేట ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి)జగనన్న కాలనీలో పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమహిత పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు వేగవంతం చేయాలని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పీ. మోహన్ రావు తెలిపారు. మంగళవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయ సభా భవనంలో రాజంపేట మున్సిపాలిటీ మండలానికి సంబంధించిన అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చిన ఆర్డిఓ మోహన్ రావు. కొన్ని పంచాయతీల్లో జిల్లా పట్టాల రిజిస్ట్రేషన్ సక్రమంగా జరగలేదని తెలిపారు. వారందరూ కూడా వారి వారి టార్గెట్లను పూర్తిచేయాలని తెలిపారు.

28.02_Thur-Tharanam 1-8.qxd 2/27/2024 7:24 PM Page 4



# విద్యార్థులు సమతుల్య, పౌష్టికాహారం తీసుకోవాలి




(విశాఖపట్నం.ఫిబ్రవరి27, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -ప్రత్యేక సేవా శిబిరంలో ఆధ్వర్యంలో ఈ రోజు పౌష్టికాహారం గుర్చి వివారించారు,మనం ఎతం సంపాదించినా, ఏం చేసినా ఆరోగ్యంగా ఉండటం కోసమే, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలి. చాలా మంది వ్యక్తులు తమ సంపాదనలో ఎక్కువ భాగం తిండిపైనే పెడతారు అనేది బహిరంగ రహస్యం.మన రోజూవారి డైట్ లో పౌష్టికాహారం తీసుకోవాలని అందరూ అనుకుంటుంటారు. అయితే మన డైట్ లో ఎలాంటి పదార్థాలు తీసుకోవాలనే దానిపై చాలా మందికి స్పష్టత ఉండదు.దీంతో ఏదో ఒకటి తినేస్తాం.హౌఆరోగ్యకరమైన, పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల వివిధ దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివిధ అధ్యయనాల్లో తేలాయని, కానీ కూరగాయల నూనెలు, తృణధాన్యాలు,చేపల్లో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్ వంటి కొవ్వులు అందుతాయి,పండ్లు, కూరగాయలు,బీన్స్‌తో పాటు తృణధాన్యాల నుంచి తయారైన ఆహారాలు మంచివి. ఇవి ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు,ఫైటోన్యూట్రియెంట్‌లతో కూడిన నెమ్మదిగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్‌లను అందిస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైందనిప్రముఖ న్యూట్రిషన్ సుబ్బలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి

**- బుద్ధ కొణతాల**



(అనకాపల్లి.ఫిబ్రవరి27, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమిస్తూ ఆదేశాలు జారీ చేసిన ప్రకారం అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు నాయకులకు కార్యకర్తలకు ఉమ్మడి అభ్యర్థిని పరిచయ కార్యక్రమానికి పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఎక్కడ ఎటువంటి సమస్యలు రాకుండా ప్రజలకు చేరువుగా అభ్యర్థి గుర్తును గ్లాస్ విస్తృత ప్రచారం చేయాలని అనకాపల్లి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న నేపథ్యంలో జీవీఎంసీ పరిధి మండలాలు గ్రామాలు తెలుగుదేశం జనసేన కలిసి పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉ ందని రాష్ట్ర భవిష్యత్తు ఎన్నికలపైనే ఆధారపడి ఉందని సైకో జగన్ రెడ్డిని తరిమికొట్టే విధంగా వైసిపి పాలన అవినీతి అక్రమాలు దోపిడీలు, ప్రజలపై పన్నుల భారం తెలుగుదేశం మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ ని భవిష్యత్తు గ్యారెంటీ ని ప్రతి కుటుంబానికి ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో వివరించాలని కోరారు. జనసేన అభ్యర్థి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో గెలవవలసిన అవసరం ఉందని అందుకు మనమందరం బాధ్యతగా ఇరు పార్టీలు కమిటీలతో సమన్వయం చేసుకుంటూ వైసిపి ప్రభుత్వం అరాచకాలనుండి ప్రజలకు విముక్తి కలిగే విధంగా ప్రజల ముందుకు వెళ్లాలని 50 రోజులు కష్టపడితే అధికారం వస్తుందని నాయకులకు కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని నామినేటెడ్ పదవులు ఇరు పార్టీలు కలిసి నిర్ణయం ప్రకారమే జరుగుతాయని అపోహలకు తావు లేదని రామకృష్ణ వివరించారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కోట్ని రామకృష్ణ కుంద్రపు రాము నాయుడు బోడి వెంకటరావు కుప్పిలి జగన్మోహన్ మల్ల గణేష్ గుడాల సత్యనారాయణ ధనాల విష్ణుకుమార్ చౌదరి పిళ్ళా తారకేశు కడిమిశెట్టి నరసింగరావు పొలిమేర నాయుడు భక్తుల లక్ష్మి దాడి వీర వెంకట అప్పారావు కర్రి మల్లేశ్వరరావు మల్ల శ్రీరాములు ఆడారి జగన్నాథరావు కోన శ్రీనివాసరావు జనసేన నాయకులు మల్ల శ్రీనివాసరావు శ్రీరామదాసు గోవింద దూలం గోపి తాడి రామకృష్ణ గళ్ళ కొండలరావు పూడి త్రినాధ్ కోట్ని రాంబాబు చెక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 25 మంది కుల వృత్తుల రుణాల పంపిణీ



నిర్మల్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో)తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిర్మల్ ప్రాంతీయ కార్యాలయం వద్యాల్, అనంతపేట శాఖల అధ్వర్యంలో గల గ్రామాలలో నివసించే చేతి వృత్తుల 25 మందికీ బుదవారం రుణాలు అందించారు ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి.వి.ఎస్. రామారావు మాట్లాడుతు, చేతి వృత్తుల వారు కళా నైపుణ్యాలని పెంపొందించుకుంటూ మెరుగైన వస్తువులను తయారు చేయాలని, మార్కెటింగ్ సౌకార్యాలు పెంపొందించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటూ ఋణాలు మంజూరు చేస్తున్నామని, ప్రజలు కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఉత్పత్తి చేసిన వస్తువులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జి బి మేనేజర్ అజయ్, బ్రాంచ్ మేనేజర్లు రాజశేఖర్ రెడ్డి, రామ మహేశ్వర్ రెడ్డి, సందీప్ సింగ్, ఆయా బ్రాంచీల ఫీల్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సౌకర్యాలతో మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్

**-3 ఏళ్ళలో 50 కి పైగా ఐవిఎఫ్ బేబీస్**
**-3 వ వార్షికోత్సవం సందర్భంగా వీరబల్లి లో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం**
**-ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రమోద**






కడప, ఫిబ్రవరి 27(తరణంవిలేకరి)కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ స్పెన్సర్ మార్ట్ అవుట్ గేట్ ఎదురుగా ఉన్న మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో అత్యాధునిక వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ ఐవిఎఫ్ స్పెషలిస్ట్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై. ప్రమోద తెలిపారు. మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ 3 వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద మాట్లాడుతూ ఏ మాత్రం రాజీ పడకుండా మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ను అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశేష అనుభవం కలిగిన డాక్టర్లు, ఎంబ్రియాలజిస్టులు, ఆండ్రాలజిస్టులు అందుబాటులో ఉన్నారని చెప్పారు. అత్యాధునిక ల్యామినార్ ఎయిర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు, ఆండ్రాలజి ,ఎంబ్రియాలజి ల్యాబ్ లు, మెడికల్ ల్యాబ్, ఫార్మసీ తదితర అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత ప్రజలు చెన్నై, బెంగళూరు , హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలకు వెళ్లకుండా అన్ని రకాల చికిత్సలను ఇక్కడ అందిస్తున్నామన్నారు. అతి తక్కువ ఖర్చుతోనే సంతాన లేమి దంపతులకు సంతానం ప్రాప్తి కలిగిస్తున్నట్లు వివరించారు. సుదూర ప్రాంతాలకు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి వెళ్లాల్సి ఉంటుందన్నారు. గత మూడు సంవత్సరాల లో 50 కి పైగా ఆరోగ్యవంతమైన ఐవిఎఫ్ బేబీస్ జన్మించారని తెలిపారు. ఆస్పత్రికి విచ్చేసే ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇవ్వడం ,సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందన్నారు. సంతానలేమి కి గల కారణాలను దంపతులు ఇద్దరికీ వివరించి వారి అంగీకారం మేరకు ఐవిఎఫ్, ఐయుఐ, ఐసిఎస్ఐ,ఎరా,హిస్టరోస్కోపి,లాపరోస్కోపి తదితర వైద్య విధానాల ద్వారా సంతాన భాగ్యాఉఈ కలిగిస్తున్నట్లు చెప్పారు. 3డి కలర్ డాప్లర్, అన్ని రకాల హిస్టరోస్కోపీ, ల్యాపరోస్కోపీ ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. డోనార్ ఎగ్, డోనార్ ఎంబ్రియో, స్పెర్మ్ ఫ్రీజింగ్, సెమెన్ అనాలసిస్ లాంటి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు 24 గంటలు మెటర్నిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. సామాజిక సేవా దృక్పథంతో ప్రతి మంగళవారం మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్మహిళలకు బేస్ లైన్ స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసిస్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి నెల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు చోట్ల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలోఉచిత డాక్టర్ కన్సల్టేషన్, అవసరమైన మందులను కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. శిబిరానికి విచ్చేసిన వారికి తదుపరి 30 రోజులపాటు మాతృశ్రీ క్లినిక్ లో ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని వీరబల్లి ఎస్.డి.కె .ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని వీరబల్లి, రామాపురం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రమోద కోరారు. గత మూడు సంవత్సరాలుగా తమ విజయానికి కారకులైన డాక్టర్లు, సిబ్బంది ఆదరించిన రాయలసీమ ప్రాంత ప్రజలందరికీ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డేగ కళ్ళు నిఘాతో ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టండి

**ఆర్టీవో మోహన్ రావు, డి.ఎస్.పి వి.ఎన్ .కె చైతన్య**





రాజంపేట ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి)త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది డేగ కళ్ళు నిగా పెట్టి పని చేస్తూ ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారాన్ని అందిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పక్కాగా ప్రణాళికలతో ముందుకు సాగాలని రాజంపేట ఆర్డిఓ, ఎన్నికల అధికారి టి. మోహన్ రావు,రాజంపేట డిఎస్పి వి ఎన్ కే చైతన్య రాజంపేట సబ్ డివిజన్లోని పోలీసు సిబ్బందికి సూచించారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని జివిఎంసి కళ్యాణ మండపంలో రాజంపేట సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులు నిబంధనలపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్నికల విధులపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల విధులు, నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో టీ. మోహన్ రావు, డి.ఎస్.పి చైతన్య మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పోలీసులు ఎన్నికల సిబ్బంది ఐక్యమత్యంతో పని చేసినప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని చెప్పారు. అలాకాకుండా ఈగోలకు పోతే ఎక్కడో ఒక చోట పొరపాటు జరిగే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా ఐడి కార్డులను అందరు వేసుకోవాలన్నారు. అబ్జర్వర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సమన్వయంతో పని చేస్తే ఎన్నికలు తప్పకుండా ప్రశాంత వాతావరణంలో జరిపితే విజయవంతం అవుతాయని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికలను స్వేచ్ఛాయిత వాతావరణంలో జరిపేందుకు ప్రతి పోలీసు సిబ్బంది తన వంతు కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార తీరును ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు నిగాకలతో గమనిస్తుందని జన సమీకరణ గొడవలు అక్రమాలు తదితరాలను డేగ కళ్ళతో పరిశీలించేందుకు అధునాతన నిఘా కెమెరాలు కూడా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు అదే విధంగా రౌడీ షీటర్ లను ముందస్తుగానే స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మద్దయ్య ఆచారి మన్నూరు సిఐలు మంజునాథ రెడ్డి రవీంద్రనాథ్ తో పాటు సబ్ డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన ఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్లు , కానిస్టేబుల్ హోంగార్డులు ఇతర పోలీస్ సిబ్బంది, తాసిల్దార్ ఇన్ను నాదన్, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, సిసి కిరణ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇంటి స్థలాలు చూపించాలి.

**సిపిఐ**
**పేదలకు ఇంటిస్థలాలు**
**కేటాయించకపోతే భూపోరాటం చేస్తాం.**
**సిపిఐ, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం.**




మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం కోళ్ళబైలు గ్రామ పంచాయతీలో ఇంటి పట్టాలకోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ఇంటి స్థలాలు చూపించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ లు మాట్లాడుతూ కొళ్ళబైలు పంచాయితీలో రోజువారి పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్న దినసరి కూలీలు, ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకుని ఏడాదికి పైగా గడుస్తున్న,ఇప్పటివరకు ప్రభుత్వం ఇంటి స్థలాలు చూపించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగణన్న గ్రామాలను నిర్మిస్తామని ప్రగల్పాలు పలుకుతూ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదల గురించి ఒక్క అధికారి పటించుకోలేదంటే ప్రభుత్వం పేదలకు ఏతరహాలో ఇంటి నిర్మాణాలు చేస్తుందో అర్థమవుతుందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణం చుట్టూ ప్రభుత్వ మిగులు భూములు ఉన్నప్పటికి ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఇంటి స్థలాలు ఇస్తున్నారని అన్నారు. కొళ్ళబైలు ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటినే ఆప్రాంతంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని లేనియడల సిపిఐ ఆధ్వర్యంలో కోళ్ళ బైలు ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు భూములు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు వర్రీ సూరి, మహిళ సంఘం నాయకురాలు లక్ష్మి మరియు బాధితులు పాల్గొన్నారు.

28.02_Thur-Tharanam 1-8.qxd 2/27/2024 7:24 PM Page 5



# గోపనపల్లిలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లిలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉ ఒడాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. దేవాలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గోపనపల్లి గ్రామం వాసులు, స్థానిక నేతలు, భక్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సత్వరంగా కేసులు పరిష్కారానీకి కృషి చెయ్యాలి జడ్జి కర్ణకుమార్



నిర్మల్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లాలో గల కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా జడ్జి కే. కరుణకుమార్ అన్నారు. కోర్టు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయ కమిటీ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, భూసంబంధిత, క్రిమినల్ కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులో ఉన్న ట్రయల్ ఖైదీల క్రింద ఉన్న కేసులలో చార్జ్ షీట్లు దాఖలు చేయాలనీ అన్నారు. క్రిమినల్ కేసులపై సాక్షులు, నిందితులు, విచారణ అధికారులు కోర్టులకు హాజరు కావాలని అన్నారు. పెండింగ్ కేసులు, 2020కి ముందు కేసుల పురోగతి, అలాగే గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తదుపరి చర్యలపై చర్చించారు. కోర్టు భవనాలు, నిర్మల్‌లో న్యాయాధికారులకు నివాస గృహాల నిర్మాణానికి అంచనాల ప్రతిపాదనలు, బాసర్‌లో జ్యుడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణం, జిల్లా కోర్టు భవనం విద్యుద్దీకరణ పనులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్పీ కాంతిలాల్ పాటిల్, డి.ఎస్పీ గంగారెడ్డి, డి.ఆర్.ఓ గంగయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత వారోత్సవాలు విజయవంతం చేయాలి



నిర్మల్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ నెలలో జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు, ఆర్థిక లాభాలను ఆర్జించండ సైబర్ స్మార్ట్ అవ్వండి అనే గోడ ప్రతులను బ్యాంకు, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల విద్యుత్ పథకం ప్రారంభించిన..సీఎం రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి):ఆరు గ్యారెంటీల్లో భాగంగా, మరో రెండు పథకాలకు ప్రభుత్వం మంగళవారం శ్రీకారం చట్టనుంది. రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ పథకాలను ఇవాళ ప్రారంభించారు. చేవెళ్లలోఈ రెండు పథకాలు ప్రారంభించాలని భావించినా, ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ రావడంతో సచివాలయంలో మొదలు పెట్టాలని నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన తెల్లరేషన్ కార్డుదారులకు ఈ రెండు పథకాలను అమలు చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సాయంత్రం జరిగే సభలో పార్టీ అగ్రనేత ప్రియాంక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా, మంగళవారం నుంచి మరో రెండు హామీలను అమలు చేసేందుకు నడుంబిగించింది. ఇందుకోసం ఆహ్వాన పత్రికను కూడా ముద్రించింది. ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్, అర్హులైన ప్రతి ఇంటికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను మంగళవారం నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఆహ్వాన పత్రికను ముద్రించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, విశిష్ట అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు హాజరవుతారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఫరా ఇంజనీరింగ్ కాలేజీలో జరుగనుందని ఆహ్వాన పత్రికలో ముద్రించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఆహ్వాన లేఖలను విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవహరించనున్నట్టు ఆ పత్రికలో పేర్కొంది.

# కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ పాలన బేష్ ఎన్టీఆర్ అభిమాన అధ్యక్షులు కొండాజి సాయిప్రసాద్

ఖానాపూర్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో) తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి పథకాలు భేష్ అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో అన్నారు తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి అక్రమాలు అహంకార ధోరణి పాలన జరిగిందని తెలిపారు దొరల గడిల పాలనను పారదలు ఎందుకు టీపీసీసీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి అనేక రకాల శ్రమ తీసుకొని ప్రజలకు చేరువయ్యే పథకాలను హామీ ఇచ్చారని గుర్తు చేశారు ప్రభుత్వ ఏర్పడగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 10 లక్షల వైద్య బీమా పెంపు ఏర్పాటు హర్షనీయమని అన్నారు హామీ ఇచ్చిన ఆరు పథకాలను విడుదల విడతలుగా తీరుస్తారన్న భరోసా కల్పించాలని సమర్థవంత పాలనను స్వాగతిస్తున్నామని సాయి ప్రసాద్ అన్నారు ప్రభుత్వము వచ్చి 100 రోజులు కాకముందే ఇంకా అహంకార ధోరణి మరువని టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లడం సరికాదని హితవు పలికారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకార అవినితి కుటుంబ పాలన పోయి పాప ప్రక్షాళనలో భాగంగా ఆరోగ్యపర దెబ్బతిన్న అహంకారం మాత్రం మానుకోకపోవడం దురదృష్టకరమని కొండచి సాయిప్రసాద్ విమర్శించారు రానున్న రోజుల్లో మిగతా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ అవినీతి రహిత తెలంగాణ పాలనకు సీఎం రేవంత్ రెడ్డి టీం సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు సోనియా ఇచ్చిన తెలంగాణ తిరిగి కాంగ్రెస్ లోనే అభివృద్ధి చెందడం దానికి రేవంత్ సారథ్యం వహించడం తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు బీడు భూముల పంపకం ధరణి అవకతవకాలను మార్చి రైతాంగానికి సేవ చేసే విధంగా చర్య తీసుకోవాలని, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన బడుగు బలహీన వర్గాల పాలన గుర్తుకొస్తుందని కొండాజి సాయి ప్రసాద్ అన్నారు

# మున్సిపల్ అవిశ్వాసానికి బి ఆర్ ఎస్

## విప్ ఆటంకం కలగ నుందా ?

ఖానాపూర్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో నేడు చైర్మన్ వైస్ చైర్మన్ ల పై అవిశ్వాస తీర్మానం జరగనుంది అయితే పార్టీల కతితంగా 12 మంది సభ్యుల్లో 9 మంది సభ్యులు అప్పటి బి ఆర్ ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ అయిన అంకం రాజేందర్ అబ్దుల్ కలీలపై ఫిబ్రవరి 5న అవిశ్వాసం పెట్టి ఆర్డీవో సమక్షంలో నెగ్గరు దింతోవల్లు పదవి చేతులై బి ఆర్ ఎస్ పార్టీ చేయి జారిపోయింది కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం చైర్మన్ రేసులో 8మంది సభ్యులను తనతో9 మంది పార్టీలకు అతీతంగా మద్దతు పలికారు ఇందులో 3 టిఆర్ఎస్ 3కాంగ్రెస్స్ ఒక్కరూ బిజెపి ఒక్కరు స్వసంత్ర కాగా సత్యం కాంగ్రెస్ కలుపుకొని తొమ్మిది అయ్యారు మిగతా ఇద్దరిలో ముగ్గురులో చైర్మన్ వైస్ చైర్మన్ టిఆర్ఎస్ కాగా మరో కౌన్సిలర్ సంకీర్తన సుమన్ గత ఎంపికలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడంతో వేటు పడింది.అయితే నేడు జరిగే విశ్వాసంలో ముగ్గురు టిఆర్ఎస్ సభ్యులకు నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ రెడ్డి మంగళవారం కలెక్టర్కు విప్ జారీ చేశారు దీనివల్ల కొత్త చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు ఓటు వేస్తే పార్టీ సభ్యత్వంతో పాటు న్యాయపర చర్యలు తీసుకుంటామని విప్పులో పేర్కొన్నారు దీంతో ఈ సభ్యులు ఎన్నికల్లో పాల్గొంటారా ఈ ఎన్నిక సజావుగా జరుగుతుందా లేదా అన్నది మిమాంసంలో పడిందని ఖానాపూర్ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారుఅయితే నేడు ఆర్డీవో ద్వారా జరిగే కొత్త చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక ఎలా జరగనుందో వేచి చూడాల్సిందే?

# మాట ఇచ్చాం, చేసి చూపిస్తాం..ఆరు గ్యారంటీలు

## రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి):చేవెళ్ల ఫర్హా కాలేజ్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా మరో రెండు ఉచిత పథకాలు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్,ఐదు వందకే గ్యాస్ పథకాలను సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయన్నున శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన చేవెళ్ల సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తరలిన కాంగ్రెస్ సైన్యం. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండు పథకాలను ప్రారంబించడం మనకు గర్వకారణమన్నారు.ఐదు వందలకు గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పది లక్షల వైద్యసేవలు వంటి పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక వేసులుబాటును కల్పిస్తామని అన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం వచ్చాక మొదటి సారిగా మన సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున ఈ సభకు కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా కదిలి చేవెళ్ల సభను విజయంతం చేశారు. ఈ పథకాలు ఎక్కువగా మహిళల గురించే ఉ న్నాయని, ఈ సభకు మహిళలను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఎన్నికల్లో బీజేపీతోనే మనకు పోటీ ఉ ంటుందని, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మన జిల్లాలో అడ్రెస్ ఉండదని అన్నారు. బీఆర్ఎస్ లో ఉన్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెసులోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడండి

## జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకరెడ్డిని కోరారు. అభివృద్ధి పేరుమీద ఒకవైపు, లేక్ బ్రీజ్, లేక్ వ్యూల పేరుమీద మరోవైపు కార్పోరేట్ సంస్థల కుట్రపూరిత అభివృద్ధి కార్యక్రమాలు చెరువులను అన్యాక్రాంతం చేస్తున్నాయని కసిరెడ్డి భాస్కరరెడ్డి తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. అభివృద్ధి పేరుమీద చెరువుల్లో నీరులేకుండా చేయడం వల్ల పరిసర ప్రాంతాల బోర్లు ఎండిపోయి వచ్చే ఎండాకాలంలో నీటి సమస్య తీవ్రమయ్యే అవకాశాలు మెండుగా ఉ న్నాయని జనం కోసం తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. చెరువులలో జీహెచ్ఎంసీ గుడ్డిగా పర్మీషన్ ఇవ్వడాన్ని నిరోధించాలని జనం కోసం తహసీల్దార్ ను కోరింది. నల్లగండ్ల పెద్ద చెరువు కబ్జాలపై అపర్ణ సంస్థపై చర్యలు తీసికొని, చెరువును కాపాడాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటాము అని అన్నారు.

# రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి విజయానికి కృషి చేయాలి



అన్నమయ్య ఫిబ్రవరి 27( తరణం బ్యూరో)టీటీడీ మాజీ బోర్డు మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు కు సూచించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశామని సుగవాసి కుటుంబం సమిష్టి కృషితో రాంప్రసాద్ విజయానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి సుగవాసి ప్రసాద్ బాబు లు చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఇరు కుటుంబాలు సమన్వయముతో ముందుకెళ్లాలని విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు

# జీవోఆర్టీ నెం 1207 హెల్త్ అసిస్టెంట్లును రెగ్యులర్ చేయాలని డియంహెచ్ఓకు వినతి

## ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేపసీ విజ్ఞప్తి



రాయచోటి ఫిబ్రవరి27 తరణం ప్రతినిధి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో జివో ఆర్టీ నెంబర్ 1207 ద్వారా నియామకాలు పొందిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్)లను వెంటనే రెగ్యులర్ చేయాలని మంగళ వారము అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యన్.కొండయ్యను ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేపసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రామయ్యలు కలిసి వినతిపత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని జివో యంయస్ నెంబర్ 114 విడుదల చేసి , రెగ్యులైజేషన్ ప్రక్రియ కోసం శాఖల వారీగా 10,117 మందిని అర్హులుగా గజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు.అందుకు అనుగుణంగా వైద్యారోగ్య శాఖ నందు 3268 మందిని అర్హులుగా వివిధ కేడర్ల ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం మార్గదర్శకాలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం వారి వివరాలను నిధి.ఏపిసియఫ్ యస్ యస్.ఇన్ పోర్టల్ ద్వారా నమోదు చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయమునకు మరియు సంబంధిత జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు.కానీ ప్రస్తుతము అన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయముల నందు జివో ఆర్టీ నెంబర్ 1207 కింద రిక్రూట్ అయిన 966 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్)ఉద్యోగులను నమోదు చేసుకొనలేదని, కారణము కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జివో ఆర్టీ నెంబర్ 1207 కింద అపాయింట్ అయిన వారి వివరాలను నమోదు చేయకుండా నిలుపుదల చేయమని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలపడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నమోదు చేయడం లేదని వారు తెలిపారు. 2002 డియస్సి ద్వారా 2003, 2006 లో 10వ తరగతి, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్ ట్రైనింగ్ కోర్సు అర్హతతో హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులను కోర్టు ఉత్తర్వులు మేరకు రిక్రూట్ చేయడము జరిగిందని తెలిపారు. అప్పటినుండి ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. మరల 10 వ క్లాస్ అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందని వారు తెలిపారు.గౌరవ సుప్రీంకోర్టు రిక్రూట్మెంట్ రిఫ్రెష్ చేసి జివో ఆర్టీ నెంబర్.273 ప్రకారము మిగిలిన ఇంటర్ మరియు 10వ తరగతి వారిని కొనసాగించమన్నారని తెలిపారు. కానీ అప్పటి ప్రభుత్వం దాదాపు 1200 మందిని తొలగించారని ,ఉమ్మడి రాష్ట్రంలో తొలగించిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) వారు 1200 మంది 455 రోజులు ఇందిరా పార్కులో ధర్నాలు నిర్వహించగా, అప్పటి ప్రభుత్వం నియమించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఒప్పించి తిరిగి అందర్నీ విధుల్లోకి తీసుకునే విధంగా జివో ఆర్టీ నెంబర్.1207 ద్వారా తిరిగి విధులలోకి తీసుకోవడం జరిగిందని, తద్వారా అప్పటినుంచి ఉద్యోగాల్లో కొనసాగుతున్నామని తెలిపారు.2002 డియస్సి రాసిన కొంతమంది నిరుద్యోగులు గౌరవ ట్రిబ్యునల్ ఓఏ నెంబర్. 7441 తేదీ.28/11/2013 నందు మరియు గౌరవ హైకోర్ట్ రిట్ పిటిషన్ నెంబర్ 38060/2013 వేసినందున గౌరవ హై కోర్ట్ వారు జివో ఆర్టీ నెంబర్ 1207 క్రింద రిక్రూట్ అయిన వాళ్లని ఎవరిని డిస్టర్బ్ చేయకుండా, వాళ్లకంటే ఎవరైనా మెరిట్ వాళ్లు డియస్సిలో ఉంటే, సాంక్షన్ పోస్టు ఖాళీగా ఉన్నందున వారిని నియమించమని కోరడంతో,దానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలుపరిచిందని తెలిపారు. ప్రస్తుతము ప్రభుత్వం ఇచ్చిన జివో యంయస్ నెంబర్ 114 ప్రకారము జివో ఆర్టీ నెంబర్.1207 కింద నియమితులైన హెల్త్ అసిస్టెంట్ (మేల్)అందరూ అర్హులనని, 2013 నుండి తిరిగి అదే ఉద్యోగములో, అదే రోస్టర్ పాయింట్ నందు, మరియు అదే ప్లేస్ లో ఇప్పటివరకు ఉద్యోగాలందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రెగ్యులరైజేషన్ జీవో నందు 2/06/ 2014 కన్నా ముందు ఉద్యోగాల్లో ఉన్నారని,అలాగే నేటి వరకు కొనసాగుతున్నారని తెలిపారు. 20 సంవత్సరం నుండి పనిచేస్తూ రెగ్యులరైజేషన్ కోసం ఎదురు చూస్తూ, ఎన్నో పోరాటాల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి విన్నపాలు చేయగా వారు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజేషన్ కలను సాధించుకున్న శుభ సందర్భంలో కొందరు అచ్చు వేయించుకున్న దొంగ సర్టిఫికెట్ దారులు జీవో ఆర్టీ నెంబర్ 1207 కింద రిక్రూట్ అయిన వారి విషయములో అపోహలను సృష్టించి, అనవసరమైన గందరగోళానికి గురి చేయుట భావ్యం కాదని, న్యాయంగా అందరూ అర్హులని వారు పేర్కొన్నారు. అలాగే కడప జిల్లాలో జివో ఆర్టీ నెంబర్ 1207 ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత కొత్త వారికి ఇచ్చినది గాని, కొత్తగా ఎవరికీ ఉద్యోగాల నుండి తొలగించినది గాని లేదని, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) జిల్లా క్యాడర్ పోస్ట్ యైనందున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాలు పొందడం జరిగిందని,అలాగే రాష్ట్ర స్థాయిలో మెరిట్, డిమెరిట్, తేడా కేవలం కొన్ని జిల్లాల్లో మాత్రమే ఉందని,ఉమ్మడి కడప జిల్లా ఎటువంటి సమస్యలు లేవని,రాష్ట్రమంతటా ఎటువంటి లీగల్ సమస్యలు లేని వారిని నిలుపుదల చేయడం సహేతుకమైన చర్య కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో జివో ఆర్టీ నెంబర్.1207 కింద నియమితులైన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ (మేల్) వారందరినీ నిధి పోర్టల్ నందు నమోదు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతి పత్రం సమర్పించారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ




ఖానాపూర్ ఫిబ్రవరి 27(తరణం బ్యూరో)ఖానాపూర్ మున్సిపాలిటీ లో నేడు ఫిబ్రవరి 28 బుదవారం జరిగే మున్సిపల్ ఛైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు బి అర్ ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 1 వార్డు కౌన్సిలర్ కవాలి సంతోష్. 3 వ వార్డు కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి శంకర్. 5 వ వార్డు కౌన్సిలర్ పరిమి లత సురేష్ లకు బిఅర్ఎస్ పార్టీ విప్ జారీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సూచనల మేరకు ఈ మంగళవారం విప్ పత్రాలను నిర్మల్ జిల్లా కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు రాజగంగన్న మాట్లాడుతూ పార్టీ విప్ ధిక్కరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలతో పాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై గెలిచిన ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఇతర పార్టీ వైపు మొగ్గు చూపడం సిగ్గు చేటని అన్నారు నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలు చేసి ప్రజా కోర్టులో మళ్ళీ ఎన్నికై కొత్త ఛైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టుకోవలని డిమాండ్ చేశారు

# విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

## సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి):జహీరాబాద్ లో ఫిబ్రవరి 28, 29న నారాయణ ఖేడ్ లో జరగబోయే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్రను (రథయాత్ర) ను రెండు నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రెడ్డి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వివరించడం జరిగింది. జహీరాబాద్ నిర్వహించిన సమావేశంలో జిల్లా

ఉపాధ్యక్షులు మల్లికార్జున పాటిల్, జనరల్ సెక్రటరీ కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, మాణిక్యరావు, కన్వీనర్ జనార్దన్ రెడ్డి, జగన్, బిజెపి సీనియర్ నాయకులు సుదీర్ బండారి, జరా సంఘం మండల్ అధ్యక్షులు విశ్వనాథ్, జహీరాబాద్ టౌన్ అధ్యక్షులు విశ్వనాథ స్వామి, జహీరాబాద్ మండల అధ్యక్షులు దుర్గయ్య కోహిర్ మండల అధ్యక్షులు వైద్యనాథ్, మగడంపల్లి మండల్ అధ్యక్షులు శ్రీకాంత్, న్యాలకల్ మండల్ అధ్యక్షులు ఓంకార్, నారాయణఖేడ్ లో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, యాత్ర ప్రముఖ బాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ రెడ్డి, యాత్ర ప్రబారి బద్దం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కన్వీనర్ రజనీకాంత్ నార, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మదనపల్లె పట్టణం లో టౌన్ బస్సులు ఏర్పాటు చేయండి.



మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )మదనపల్లె పట్టణం రోజు రోజు కి విస్తరిస్తున్న నేపథ్యంలో పెరుగు తున్న జనాభా కు అనుగుణంగా ప్రజల సౌకర్యార్థం టౌన్ బస్సులు ఏర్పాటు చేయవలసినదిగా మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గొల్ల పూడి తిరుపతి రావు అధ్యక్షతన ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ వెంకట రమణ రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. మంగళవారం మదనపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ రెడ్డి ని అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు మరియు ఉపాధ్యక్షులు వైఎస్ మునిరత్నం సభ్యులు టి ఎస్ ఏ కృష్ణ మూర్తి, ఎస్. రెడ్డప్పరెడ్డి, కె. వెంకట రమణ, సి. రాజా రెడ్డి, రెడప్ప తదితరులు కలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కావడం తో పాటు, ప్రజా రవాణా లేక పోవడం వలన పట్టణంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి పేదలు ఆర్థిక ఇబ్బందులతో సతమత అవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కావున ఆర్టీసీ ప్రజలు , విద్యార్థులు, కూలీలు, వయో వృద్ధులు, మహిళలు సౌకర్యార్థం టౌన్ బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల కేటాయింపులో కురబలకు ప్రాధాన్యతనివ్వండి.

## ముఖ్యమంత్రి జగన్ కి జబ్బల శ్రీనివాసులు విజ్ఞప్తి.



మదనపల్లె ఫిబ్రవరి 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :త్వరలో జరుగబోవు శాసనసభ, లోక్ సభ ఎన్నికలలో ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల కేటాయింపుల్లో కురబలకు ప్రాధాన్యత నివ్వాలని ఏపీ కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి బీసీలకి అత్యధిక స్థానాలు (ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించాలని) అదేవిధంగా కురుబ, కురువ కులానికి మూడు ఎమ్మెల్యే, రెండు ఎంపీ సీట్లు కేటాయించి, రెండు ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా అవకాశం కల్పించాలని కోరామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఇందుకు సానుకూలంగా స్పందించి తప్పకుండ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్ల వైకాపా పాలనలో బీసీలకు అధిక ప్రాధాన్యత నిచ్చారన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీల అభ్యున్నతికి సీఎం జగన్ పెద్దపీట వేశారని కొనియాడారు. దీనిని దృష్టిలో ఉంచుకొని త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని బీసీలు ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యా వైజ్ఞానిక సంబరాల కరపత్రాలు ఆవిష్కరణ




సిద్ధవటం ఫిబ్రవరి 27 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) స్థానిక శ్రీ నలంద హైస్కూల్ నందు 2024 ఫిబ్రవరి నెల 29వ తేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక సంబరాలలో భాగంగా 26 అంశాలపై 217 నమూనాలతో నిర్వహిస్తున్న కరపత్రమును మండల విద్యాశాఖాధికారి యం. శంకరయ్య మరియు పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారనిపాఠశాల ఏవో లక్ష్మణస్వామి గారు తెలిపారు.ఈ విద్యా వైజ్ఞానిక సంబరాలును ప్రజలు,విద్యావేత్తలు మరియు విద్యార్థులు సందర్శించి మా విద్యార్థులందరినీ ఆశీర్వదించ ప్రార్థన.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలలో శారీరక వ్యవస్థలపైన ,భౌతిక శాస్త్ర ధర్మాలపైన,అంతరిక్ష యానం పైన మరియు ఆంధ్ర రాష్ట్ర నైసర్గిక స్వరూపాలపైన సమగ్ర అవగాహనకల్పించబడుతుందని తెలియజేశారు.

# ఘనంగా వరల్డ్ ఎన్జీఓ డే వేడుకలు




కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-27-(తరణం విలేఖరి)-నిస్వార్థంగా సేవలుచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థల సేవలు మరువలేనివని స్టెప్ సి ఈ ఓ సాయిగ్రేస్ తెలిపారు.కడపనగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల వసతిగృహంనందు వరల్డ్ ఎన్జీఓ డే వేడుకలు మీకోసం సేవాసంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్టెప్ సిఈఓ సాయిగ్రేస్ మాట్లాడుతూ ప్రపంచ స్వచ్ఛంద సేవాసంస్థల దినోత్సవం సందర్భంగా ఈరోజు కడపనగరంలో సేవలుచేస్తున్న ఎన్జీవోల సేవలు మరువలేనివని, ఎన్జీఓ లు తమ స్వంత పనులుకూడా వదులుకుని , సేవా కార్యక్రమాలు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందని, వారికి మాశాఖ తరుపున ఏవైనా అవకాశాలుంటే, తప్పక తెలియజేస్తామని తెలిపారు. కడపనగరంలో సేవలు చేస్తున్న 30 మంది ఎన్జీఓ లను మెమెంటో, షీల్డ్ తో స్టెప్ సి ఈ ఓ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టెప్ కార్యాలయ సిబ్బంది, మీకోసం సేవాసంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్, నిరాశ్రయుల వసతిగృహం మేనేజర్ శ్రీనివాస రెడ్డి , 30 మంది ఎన్జీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

28.02_Thur-Tharanam 1-8.qxd 2/27/2024 7:24 PM Page 7



# ఘనంగా నడింపల్లిలో పైడితల్లి అమ్మవారి పండగ



(అనకాపల్లి.ఫిబ్రవరి27, తరణం ప్రతినిధి)అచ్యుతాపురం మండలం నడింపల్లిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారు పండగ ను మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘణంగా నిర్వహించారు."సమరసత సేవా ఫౌండేషన్" ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం అమ్మవారి పండగ జరుపుకోవటం,వారం రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం ఘుతాలను సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఊరేగించి మంగళవారం అమ్మవారి పండగ నిర్వహించటం పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం అని ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడు నిధులు దాటించకుండా పండగ జరుగుతూ వస్తుందన్నారు. తెల్లవారుజాము నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారని అన్నారు,ఉప సర్పంచ్ యాండ్ర పైడిరాజు ఆధ్వర్యంలో యాండ్ర వెంకట్రావు,ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారన్నారు.

# ఉమ్మడి బహిరంగ సభకు వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన జనసేన పార్టీ నాయకులు

### యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట.ఫిబ్రవరి.27 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు ఈ నెల 28 న జరగబోయే తెలుగు జనవిజయ కేతనం "జెండా" మీకోసం మీవెంటే బహిరంగ సభకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారభించిన రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు.యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో రాజంపేట నుండి తాడేపల్లి గూడెం బహిరంగ సభ కు వెళ్లిన జనసేన శ్రేణులు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,ఆకుల చలపతి, గురివిగారి వాసు,శివ శంకర్ రాజు, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, చిట్టే బాస్కర్, మన్నెం సుబ్బయ్య,శంకర్ రాజు, మల్లి, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలోఎయిడ్స్ కళాజాత




కమలాపురం, ఫిబ్రవరి 27(తరణం విలేకరి) ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కమలాపురం క్రాస్ రోడ్డులో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ ఎలా వ్యాప్తి చెందుతుందో వివరిస్తూ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదని, అదేవిధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందంతో పాటు ఐసీటీఎస్ కౌన్సిలర్ రాజారెడ్డి, టెక్నీషియన్ హరినాథ్ పాల్గొన్నారు.

# తాడేపల్లి బహిరంగ సభను జయప్రదం చేయాలి

### జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్




రాజంపేట.ఫిబ్రవరి.27 (తరణం ప్రతినిధి)ఆదివారం తాడేపల్లి గూడెంలో జరగనున్న జనసేన, టిడిపి ఉమ్మడి బహిరంగ సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పిలుపునిచ్చారు. మంగళవారం యల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లి గూడెంలో నిర్వహించనున్న టిడిపి, జనసేన బహిరంగ సభ అత్యంత ఆవశ్యకతను సంతరించుకున్నదని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు. నాదెండ్ల మనోహర్ పాల్గొననున్న ఈ సభ వైసీపీ శ్రేణుల్లో దడ పుట్టిస్తోందని అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి, బడుగు-బలహీన వర్గాల జీవన ప్రమాణం అట్టడుగు స్థాయికి చేరుకుందని విమర్శించారు. శాండ్, మైన్, వైన్, భూ కబ్జాలకు పాల్పడుతూ వైసీపీ శ్రేణులు ఆరాచకాలకు పాల్పడ్డారని, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతూ అక్రమ కేసులు బనాయిస్తూ వైసీపీ నియంత పాలన కొనసాగిస్తోందని, ప్రభుత్వం చేతగానితనం వలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కుపోయిందని తెలిపారు. యువత ఉద్యోగ, ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని, వారికి కేటాయించిన కార్పొరేషన్లు నామమాత్రంగా ఉంటూ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి నవరత్నాల పథకాలకు కేటాయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక హత్యలు, దోపిడీలను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేశారని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు లభించాలన్నా టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అహంకార పూరిత వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపి వేసి రానున్న ఎన్నికలలో టిడిపి, జనసేన కూటమికి పట్టం కట్టి రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయి, చేయి కలపాలని పిలుపునిచ్చారు. తాడేపల్లి బహిరంగ సభకు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# అందరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరం.

### - లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి వెల్లడి.



రాయచోటి ఫిబ్రవరి 27 తరణం ప్రతినిధి ప్రతి వ్యక్తికి చదువుతోపాటు ఆర్థిక అక్షరాస్యత అవసరమని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం

ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు " సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా వ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే పొదుపు చేయడం అలవాటు చేయాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని పాఠ్యాంశాల్లో చేర్చితే దేశంలో ఆర్థిక జ్ఞానం విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ఒక ఆర్థిక ప్రణాళిక ఉండాలన్నారు. ఆదాయం ఎంత, ఖర్చు ఎంత, పొదుపు ఎంత, ఏవైనా ఆర్థికంగా విపత్కర పరిస్థితులు ఎదురైతే వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందుగానే ఆలోచించాలన్నారు. ఆదాయాన్ని మించి ఖర్చు చేయరాదని, పొదుపు చేయగా మిగిలిన డబ్బుని మాత్రమే ఖర్చు చేయాలన్నారు. క్రెడిట్ కార్డు చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా దాన్ని గీకడం కూడా సరికాదన్నారు. చాలామంది ఫోన్ చేసి మరీ అప్పిస్తున్నారని, అవసరం లేకపోయినా అప్పు తీసుకుంటే ఆ డబ్బు దుబారాగా ఖర్చు అవుతుందన్నారు. వ్యక్తిగత సరదాలకు, షికార్లకు అప్పులు చేస్తే తిప్పలు పడాల్సి వస్తుందన్నారు. డబ్బును దాచుకునేటప్పుడు ఎక్కువ వడ్డీని ఇస్తున్నారని ఎవరో ఒకరి దగ్గర పెట్టి మోసపోకూడదన్నారు.ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేకాక డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలోని 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల మైదానం నుండి చిత్తూరు-కడప జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో "అనవసర ఖర్చులు తగ్గిద్దాం ఆర్థిక సాధికారిత సాధిద్దాం" " సరదాలకు షికార్లకు అప్పు పెనుముప్పు" " మన చేతుల్లో ఇన్కమ్ ఉన్నప్పుడే -సమాజం మనకు వెల్కమ్ చెప్తుంది" "విద్యార్థులకు పొదుపు- వారి భవిష్యత్తుకు మలుపు" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అందరికీ మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్.వన్నూరు భాష, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వి. కవిత, పి. సాయిలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవిజ్ఞాన సదస్సు

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్






కడప, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును మరియు ప్రభుత్వ పరిశీలన గృహమును పరిశీలించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు అందుకున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరిండెంట్ మరియు పిల్లలు పాల్గొన్నారు.

# పాశం సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన గూడూరు రెండవ పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు



నెల్లూరు ఫిబ్రవరి 27(తరణం బ్యూరో )తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎంపికైన సందర్భంగా గూడూరు రెండవ పట్టణం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ మరియు ఎండి అబ్దుల్ రహీం ల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి ఆయనను పూలమాలలతో ,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ... అధికారపక్షంలో

ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజాపక్షాన పని చేస్తూ గూడూరు నియోజకవర్గంలో గతంలో రెండు వేల కోట్ల పైగా నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశాడని స్థానికుడైన సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గెలిచినా, ఓడినా ప్రజా సమస్యలపై స్పందించే ఏకైక నాయకుడిని, ఇట్లాంటి నాయకుడిని మరల ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అభివృద్ధికి సంక్షేమానికి చిరునామా అయినా నారా చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ రహీం, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి, మహిళా నేతలు సరస్వతమ్మ,సుబ్బరత్నమ్మ,సంపూర్ణమ్మ, పర్వీన్, సుమతి, నాయకులు పరమేశ్వర గౌడ్ సుధాకర్ రాజు , జనార్ధన్, నూనె వాసు, అన్నంగి సుధాకర్,నాలి మధు సూధన్, కళ్యాణ్, వినయ్, మోరా మురళి, పురుషోత్తం, హరిబాబు, చాంద్ భాషా,చక్రవర్తి, చంద్రయ్య, ఆరీఫ్, బుజ్జా వెంకట సుబ్బయ్య, లల్లు ప్రసాద్ యాదవ్, రామయ్య , నాగభూషణం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరైతు విజయ గాథ

## చీని చెట్ల పెంపకం.. పేదరైతుకు వరం

**-జిల్లా వ్యాప్తంగా రూ. 6.75 కోట్ల ఖర్చుతో 1866 మంది రైతులకు చెందిన 2,480 ఎకరాల్లో చీనిచెట్ల సాగు**

**-ఉపాధి హామీ పథకం తో లాభాలు పొందుతున్న రైతు**

**-జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పని దినాలు**

**- జిల్లా కలెక్టర్**




కడప ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో) పలురకాల విపత్తులతో.. ఆర్థికంగా సతమతమవుతున్న రైతాంగానికి.. రాష్ట్ర ప్రభుత్వం "జాతీయ ఉపాధి హామీ పథకం" ద్వారా అందిస్తున్న ప్రోత్సాహం.. వారికి కొండంత ఆర్థిక బలాన్ని అందిస్తోంది. అందులో భాగంగా చేపట్టిన చీనిచెట్ల పెంపకం.. సత్ఫలితాలను ఇస్తోంది. చీనితోటల సాగు ఫలితంగా సన్నచిన్న కారు రైతు కుటుంబాలు ఆర్థిక ఎదుగుదలతో పాటు.. ఎంతో మందికి ఉపాధినందిస్తోంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్దేశ్యం ప్రకారం జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని కల్పనతో పాటు... వ్యక్తి గత ఉమ్మడి ఆస్తుల ఏర్పాటులో భాగంగా చేపట్టిన పనులు కేటగిరి "బి"కి సంబంధించి.. వ్యక్తి గత ఆస్తుల అభివృద్ధి చేసేందుకు గాను ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసందానం చేయడమైనది. ఈ పనుల్లో భాగంగా 5 ఎకరాల లోపు భూమి కల్గిన రైతులకు మరియు దుర్బలమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు చీని చెట్ల ద్వార చేపట్టి సుస్థిర ఆదాయ మార్గాల ద్వారా వారు జీవనోపాధి పొందుటకు ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుంది.

### లాభాల బాటలో చీని చెట్ల సాగు..!

2019-20 ఆర్థిక సంత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం క్రింద 1866మంది రైతులు 2,480 ఎకరాల్లో చీని తోటలు సాగు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అందిస్తున్న ఉపాధి పనులు, రాయితీలు రైతులకు మరింత లాభదాయకంగా మారాయి. దీంతో గ్రామీణ రైతులు, రైతు కూలీలు ఉపాధి హామీ పథకంలో అనుసంధానం చేయబడిన చీని సాగు కు మొగ్గు చూపుతూ ఉన్న ఊరిలోనే చక్కటి ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

## చీని పండ్ల తోటల పెంపకం ద్వార... రైతు ముందంజ.

యర్రగుంట్ల మండలంలోని తిప్పలూరు గ్రామానికి చెందిన.. జాబ్ కార్డు హోల్డర్ పేర్ల బాలసుబ్బా రెడ్డి చీని చెట్ల సాగు ద్వార ఉపాధి పొందుతూ ముందడుగు వేస్తున్నారు. సాధారణ వ్యవసాయ రైతు అయిన పేర్ల బాలసుబ్బా రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డ తో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఉపాధి హామీ పథకం ద్వార ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకుంటున్నారు. అతి తక్కువ పెట్టుబడితో, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ, ఆర్థిక సహకారంతో తనకున్న 3.98 ఎకరాల పొలంలో చీని చెట్లు సాగు చేసి... మెరుగైన జీవనోపాధి పొందుతున్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార పెంపకం కోసం 2019- 2020 ఆర్థిక సంవత్సరంలో యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన పేర్ల బాలసుబ్బా రెడ్డి కి చీనీ చెట్లకి అంచనా వేయగా...3.98ఎకరాలకు గాను చినీ చెట్లు సాగు చేసేందకు అంచనా మొత్తం రూ:4,73,588/- లుగా నిర్ణయించడమైనది.

జాబ్ కార్డు ద్వారా 254 రోజులు పనిదినాలు కల్పించి 2019 సెప్టెంబర్ 16 న పని ప్రారంభించారు . అందుకు మొత్తం రూ.1,36,183ల ఖర్చు వెచ్చించారు . చీనీ చెట్లు చేపట్టక ముందు వేరు శనగ, నూగు, వరి లాంటివి సాగు చేసేవారని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి తెలుసుకొని చీనీ చెట్ల పెంపకం చేపట్టిన అనంతరంమంచి లాభాలు కూడా వస్తున్నాయి.

ఉపాధి హామీ పథకం ద్వార చీనీ తోటపెంపకం చేపట్టిన అనంతరం రైతు పేర్ల బాలసుబ్బా రెడ్డి తనకున్న 3.98 ఎకరాల భూమి లో 398 చీనీ మొక్కలను నాటి వాటికి వర్మి కంపోస్టు, మామూలు ఎరువులు వాడడం వల్ల మంచిదిగుబడి తో పాటు మంచి ఫలితాలతో పాటు ఇప్పటికి రూ:7,78000/లు ఆదాయం కూడా చేకూరింది.




ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయబడిన చీనీ చెట్ల పంటలను సాగు చేసుకొని.. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చు.

**- విజయ్ రామరాజు.వి. వై.ఎస్.అర్.కడప జిల్లా కలెక్టరు.**

ఆసక్తి ఉన్న వారు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

డ్వామా పిడి.

ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం ప్రకారం పని కోరిన వారికి పని కల్పించడం జరుగుతోంది. జిల్లాలో ఈ పథకం ద్వార 2,480 ఎకరాల్లో చీనీ పంటల పెంపకం సాగులోకి తెచ్చాము. యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన జాబ్ కార్డుదారుడు పేర్ల బాల సుబ్బా రెడ్డి ఈ పథకాన్ని చక్కగా సద్వినీ యోగం చేసుకుట్టున్నాడు ఇప్పటి వరకు అతనికి255 పనిదినాలు కల్పించి రూ:1,36,183/- లువేతనాలు చెల్లించడం జరిగింది.



**పి.యదుభుషన్ రెడ్డి,**
**పథక సంచాలకులు,**
**వై.ఎస్.అర్. కడప జిల్లా.**

# నూతనంగా నియమించబడిన పారా లీగల్ వాలంటరీలకు వివిధ చట్టాల పట్ల శిక్షణ కార్యక్రమం




కడప, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు "నూతనంగా నియమించబడిన పారా లీగల్ వాలంటీర్ల కు" వివిధ చట్టాల పట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ యొక్క ఉద్దేశ్యం మరియు పారా లీగల్ వాలంటీర్ల పాత్ర, పారా లీగల్ వాలంటీర్ల డ్రెస్ కోడ్, ప్రవర్తనా ప్రమాణాలు మరియు నీతి మరియు న్యాయ సేవల అధికార చట్టం, 1987, నూతనంగా నియమించబడిన పారా లీగల్ వాలంటరీలను లీగల్ ఎయిడ్ క్లినిక్ ల నందు నియమిస్తారు. ఈ క్లినిక్ లలో పారా లీగల్ వాలంటీర్లు విధులు నిర్వహిస్తూ ప్రజలు ఏవైనా అర్జీలు సమర్పిస్తే వాటిని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు ఇస్తారు. వాటిని సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారు. అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి - ఎం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం సెక్షన్ 89 సిపిసి లను వివరించారు. న్యాయవాది ఎస్ వి శేషాద్రి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు మరియు విధులు, ఆర్టికల్స్ 14, 15, 16, 19, 21, 22 లను వివరించారు. న్యాయవాది ఏ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మిక చట్టాలు కనీస వేతనాల చట్టం 1948, కార్మిక పరిహార చట్టం 1923, అసంఘటిత కార్మికుల సంక్షేమం మరియు సామాజిక భద్రతా చట్టం 2008 మరియు 2010 నియంత్రణ చట్టం కింద బాల కార్మిక నిషేధం కింద ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ - పి మనోహర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ సవరణ చట్టం, బాలల సంక్షేమ కమిటీ పాత్ర, జువైనల్ జస్టిస్ బోర్డు పాత్ర, చట్టంతో పిల్లలు వివాదం మొదలైనవి వివరించారు. న్యాయవాది జె. ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ శిక్షాస్మృతి, ఎస్సీ మరియు ఎస్టీ కింద బాధితుల పరిహారం పథకాలు, అట్రాసిటీల నిరోధక చట్టం 1989 మరియు పోక్సో నేరాలు మొదలు వాటిని వివరించారు. చీఫ్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ - ఎం శాంత మాట్లాడుతూ కుటుంబ చట్టాలు, పి ఎన్ డి టి చట్టం, గృహ హింస చట్టం మొదలగు వాటిని వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ - ఎన్ హరిబాబు మాట్లాడుతూ ఆస్తి చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియమించబడిన పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం

## కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్






కడప, ఫిబ్రవరి 27 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహము నందు సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరించారు. పిల్లల కేసులపై వచ్చిన తల్లిదండ్రులకు, బంధువులకు తగు సూచనలు ఇచ్చారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ విధి విధానాలు మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జువైనల్ జస్టిస్ బోర్డ్ జడ్జి జె.నందిని, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు, జువెనైల్ జస్టిస్ బోర్డ్ మెంబర్స్ వరమ్మ, సుమిత్ర, వివిధ పోలీస్ స్టేషన్ల చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ అధికారులు, ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరిండెంట్, వైద్యాధికారి, మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా సంసిద్ధం కావాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**





కడప, ఫిబ్రవరి 27 (తరణం బ్యూరో): రానున్న సార్వత్రిక, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా సంసిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డ్ మీటింగ్ లో జేసీ గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష లతో కలిసి.. రానున్న ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల నిర్వహణకు సంబంధించి మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణలు, మెటీరియల్, ట్రాన్స్‌పోర్ట్, పోస్టల్ బ్యాలెట్, స్వీప్ యాక్టివిటీస్, సి-విజిల్, ఈవీఎం మేనేజ్‌మెంట్ లతో పాటు ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్, ఎంసీఎంసీ తదితర అంశాల నిర్వహణ విధాయంలో నోడల్ అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తప్పవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అందుకు ముమ్మరంగా స్వీప్ యాక్టివిటీస్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. ఈ నెల చివరి నాటికి జిల్లాలోని అన్నీ పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి.. అక్కడ చేపట్టాల్సిన ప్రాథమిక చర్యలపై దృష్టి సారించాలన్నారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధులకు సంబంధించి చేపట్టిన చర్యలపై ప్లానఆఫ్ యాక్షన్‌ను 16 మంది నోడల్ అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో రమణ, డ్వామా పిడి యదుభూషణ్ రెడ్డి, ఎస్ ఎస్ ఏ పివో డా.ఎ. ప్రభాకర్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి డా. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, సీపీవో వెంకటరావు, ఎన్.ఐ.సి డిఐఓ విజయ్ కుమార్, ఇతర నోడల్ అధికారులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.